# బీఆర్ఎస్ పార్టీలో యువతకు పెద్దపీట

- చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్
- పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ యువత
- కండువా కప్పి ఆహ్వానించిన దాస్యం



పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న దాస్యం వినయ్‌భాస్కర్

హనుమకొండ, నవంబర్ 3 : బీఆర్ఎస్ పార్టీలో యువతకు పెద్ద పీట వేస్తున్నట్లు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి, చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. నియోజకవర్గంలోని 62వ డివిజన్ అధ్యక్షుడు పాలడుగుల శివ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుంచి యువత బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరిని శుక్రవారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దాస్యం వినయ్ భాస్కర్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అలాంటి పథకాలే బీఆర్ఎస్ పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకొస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో యువతకు ఉపాధి కోసం విద్య, వైద్య, ఐటీ రంగంలో ఎనలేని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. కాగా, పార్టీలో చేరిన వారిలో 62వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు కుమ్మరి సుధాకర్, అశోక్, రమేశ్, రవీందర్, రాజేశ్, సునీల్, ఠాగూర్, మధు, రవి, రవీందర్ ఉన్నారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి కృష్ణ, సీనియర్ నాయకులు నార్లగిరి రమేశ్, జన్ను జకార్య, రాజ్ కుమార్, రఘురాం, రాజేందర్, శ్రీనివాస్, ప్రభాకర్, పరమేశ్ పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువా కప్పి, ఆహ్వానిస్తున్న కుడా చైర్మన్

## అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

### కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్

న్యూశాయంపేట, నవంబర్ 3 : అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరుతున్నారని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ అన్నారు. శుక్రవారం గ్రేటర్ 31వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆదె బస్వరాజుతో పాటు పలువురు నాయకులు బీఆర్ఎస్ చేరారు. ఈ సందర్భంగా సుందర్‌రాజ్ యాదవ్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ.కోట్లతో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలే బీఆర్ఎస్ విజయానికి దోహద పడుతాయన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు రాజకీయాలకతీతంగా ప్రతి గడపకూ అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ మాడిశెట్టి శివశంకర్, డివిజన్ ఇన్‌చార్జి జోరిక రమేశ్, యూత్ అధ్యక్షుడు ఆదె ఉమేశ్, కామగోని వెంకటేశ్వర్లు, పద్మాచారి, సృజన్, రాచమల్ల మధు, కలకోట్ల ఉమేశ్ పాల్గొన్నారు.



ఢిల్లీలో జిల్లా టీఎన్జీవో నేతలు ఆకుల రాజేందర్, బైరి సోమయ్య

## ఢిల్లీ సమావేశంలో జిల్లా టీఎన్జీవోలు

హనుమకొండ, నవంబర్ 3 : ఉద్యోగుల నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరిగిన సమావేశంలో టీఎన్జీవో కేంద్ర సంఘం నాయకులతోపాటు, హనుమకొండ జిల్లా యూనియన్ అధ్యక్షుడు ఆకుల రాజేందర్, కార్యదర్శి బైరి సోమయ్య పాల్గొన్నారు. ర్యాలీలో వివిధ రాష్ట్రాలకు సంబంధించిన ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని, నిరసన తెలిపారు. అలాగే, ఉద్యోగుల ఆదాయపు పన్ను పరిమితిని పెంచడంతోపాటు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానం రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్‌లో దొంగలున్నారు జాగ్రత్త..

- కబ్జాలు చేసి, ఇందిరమ్మ ఇళ్లు అమ్ముకున్నోడికి టికెట్ ఇచ్చింది
- దొంగలకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది
- డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జంగా రాఘవరెడ్డి

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 3 : మా కాంగ్రెస్ పార్టీలో దొంగలు ఉన్నారని.. జాగ్రత్తగా ఉండాలని.. మూడెకరాల కేయూ భూములు కబ్జా చేయడంతోపాటు, పేదలకు పంచాల్సిన ఇందిరమ్మ ఇళ్లను అమ్ముకున్న నాయిని రాజేందర్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిందని డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి నిప్పులు చెరిగాయి. శుక్రవారం హంటర్‌రోడ్‌లోని విష్ణుప్రియ గార్డెన్‌లో కాంగ్రెస్ ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తే ఇక్కడ మాత్రం దొంగలకు, అమ్ముడుపోయే వారికి టికెట్లు ఇచ్చిందని మండిపడ్డారు. సింహం గుర్తుపై ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నానని, గెలిచి కాంగ్రెస్‌లో చేరుతానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న దొంగ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. నాకు అన్యాయం చేస్తే ఇక్కడి ప్రజలు ఊరుకోరని, కాంగ్రెస్ పార్టీని ఓడిస్తారని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ నగర మాజీ అధ్యక్షుడు కట్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని జంగా రాఘవరెడ్డి ఆదుకున్నాడన్నారు. కొంతమంది నాయకులు స్వార్థం కోసం టికెట్ ఇవ్వకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. అధిష్టానం మళ్లీ ఆలోచించి జంగాకు టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, రజాలీ, మాజీ కౌన్సిలర్ రేపల్లె శ్రీనాథ్, యువజన నాయకులు రంగనాథ్, కొడిపాక గణేశ్, గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి, ధన్‌రాజ్, యాకుబ్‌రెడ్డి, కత్తుల కవిత, విజయ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలి




అవగాహన ర్యాలీలో పాల్గొన్న డీఎంహెచ్‌వో సాంబశివరావు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 3 : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు సూచించారు. కలెక్టర్ ఆదేశానుసారం స్వీప్ ఓటర్ల అవగాహన కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జీఎంహెచ్ నుంచి కొత్తూరుజెండా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా విధిగా ఓటు వేయాలని కోరారు. కొత్తూర్‌జెండా మీదుగా కేయూ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించి, ప్రజలు, డాక్టర్లు, సిబ్బందితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అలాగే, జీఎంహెచ్‌లోరి బ్లడ్ బ్యాంక్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ యాకూబ్‌పాషా, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ ఉమశీ, జీఎంహెచ్ ఆర్ఎంవో డాక్టర్ సారంగం, డాక్టర్ మహేశ్, డాక్టర్ లక్ష్మీనారాయణ, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్, పట్టణ కుటుంబ సంక్షేమ కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తేజస్విని, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్‌రెడ్డి, స్టాటిస్టికల్ ఆఫీసర్ ప్రసన్నకుమార్, డీపీహెచ్ఎన్‌వో సుశీల, పీహెచ్ఎన్ రామేశ్వరి, నర్సింగ్ సూపరింటెండెంట్ దయాశీల, భగవాన్‌రెడ్డి, హెడ్ నర్సులు, నర్సింగ్ సిబ్బంది, సూపర్‌వైజర్ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నిషియన్ మధు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రాజేశ్ పాల్గొన్నారు.

**ఓటు వజ్రాయుధం**

ఓటు హక్కు వజ్రాయుధంతో సమానమని ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా అన్నారు. తొలిసారిగా ఓటు వేసే యువత ఉత్సాహంతో పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ వరంగల్ ఫీల్డ్ ఆఫీస్ ఆధ్వర్యంలో హనుమకొండలోని కేడీసీలో ఓటు హక్కుపై చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ సురునేని అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కేడీసీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజిరెడ్డి, స్వీప్ నోడల్ అధికారి హరిప్రసాద్, ఏడీ లక్ష్మణ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఇంద్రజాల, కళా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

## కాజీపేట ప్రజల మద్దతు 'దాస్యం'కే



బాపూజీనగర్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కాజీపేట, నవంబర్ 3 : ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌కే కాజీపేట ప్రజల మద్దతు ఉందని సీనియర్ బీఆర్ఎస్ నాయకులు అఫ్జల్, గబ్బెట శ్రీనివాస్, సిరిల్ లారెన్స్, 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు అన్నారు. కాజీపేటలోని 47, 48, 62 డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు వేర్వేరుగా శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వినయ్‌భాస్కర్‌కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికీ తిరిగారు. బాపూజీనగర్, ఇంపీరియల్ కాలనీ, బూడిదగడ్డ, బోడగుట్ట, రైల్వే కాలనీ, రహమత్‌నగర్, సోమిడి, విష్ణుపురి తదితర బూత్‌ల బాధ్యులు, బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డివిజన్ల ఇన్‌చార్జిలు శిరుమల్ల దశరథం, దువ్వ కనకరాజు, పనునూరి మనోహర్, నయీం జుబేర్, ఫర్హాన్, ఎనగొందుల మాలతి, కాలేశ్వరపు రేణుక, నాయిని విజయ, రాంచందర్, కాంపెల్లి లక్ష్మణ్, శరత్, గబ్బెట కరుణ్, రోహిత్, సుంచు రఘు, జేరిపోతుల వెంకన్న, నగేశ్, శ్రీనివాస్, బొట్టురాజు, గోవర్ధన్, పాము రాజేశ్, శంకర్, రాజ్‌కుమార్, శ్రీకాంత్, సాంబయ్య, నర్సింగరావు, రాజేందర్, ఉప్పుల్‌రావు, యాదగిరి, శ్రీధర్, కుమారస్వామి, రజాక్, జిలాని, ఇమ్రాన్, షుకూర్, ఇమాం, ముజాహిద్, షారుక్, ఇలియాజ్, సహాద్, షాకూర్, చాణిక్య పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్‌రావుకు జిల్లా జడ్జిగా ఉద్యోగోన్నతి

వరంగల్ లీగల్, నవంబర్ 3 : వరంగల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జిగా కొనసాగుతున్న మండ వెంకటేశ్వర్‌రావుకు జిల్లా జడ్జిగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 15 మందికి ఉద్యోగోన్నతి లభించగా వీరిలో వరంగల్‌లో న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న వెంకటేశ్వర్ రావు ఒకరు. ఈ మేరకు సహచర న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆనంద్ మోహన్, శ్యామ్ సుందర్‌రావు, బార్ కౌన్సిల్ మాజీ సభ్యులు ముద్దసాని సహోదర్‌రెడ్డి, న్యాయశాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్, జగన్నాథం, బుచ్చిబాబు, సత్యనారాయణ, ఇమ్రాన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ అబ్దుల్ నబి తదితరులు వెంకటేశ్వర్‌రావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

## వంద శాతం ఓటింగ్ జరిగేలా చూడాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ, నవంబర్ 3 : హనుమకొండ అర్బన్ పరిధిలో నూటికి నూరు శాతం ఓటింగ్ జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మిని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ మహేందర్‌జీతో కలిసి శాసనసభ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచడంపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటుహక్కు అందరూ వినియోగించుకునేలా ప్రచారం చేయాలన్నారు. కళాశాల్లో యువతకు అవగాహన కల్పించాలన్నారు. ఓటింగ్ పెంచేందుకు మిషన్-29 కింద అర్బన్‌లో 23 డివిజన్లలో 23 మంది అధికారులను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఓట్ ఫర్ షూర్ అనే కరపత్రాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి హరిప్రసాద్, మెప్మా డైరెక్టర్ భద్రు నాయక్, సోషల్ వెల్ఫేర్ డీడీ నిర్మల, డీటీడబ్ల్యూవో ప్రేమకళ, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్, డీపీవో జగదీశ్వర్, డీఎంహెచ్‌వో సాంబశివరావు, ఆర్డీవో ఎల్ రమేశ్ పాల్గొన్నారు.

**జిల్లాకు చేరుకున్న ఎన్నికల వ్యవయ పరిశీలకులు**

హనుమకొండ, నవంబర్ 3: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నియమించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు రాహుల్ పంజాబ్రావ్ గవాండే శుక్రవారం సాయంత్రం హనుమకొండకు చేరుకున్నారు. ఆయనను నిట్‌లో కలిసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్‌జీ పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలోని పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలు, మండలాలు, పోలింగ్ కేంద్రాలు, ఏర్పాట్లు వివరాలను ఎన్నికల వ్యవయ పరిశీలకులకు సిక్తా పట్నాయక్ వివరించారు.